
బహిరంగ ప్రదేశాల్లో
చెత్త వేస్తే జరిమానా
● సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ 8

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
గురువారం 13 నవంబరు 2025



వడ్ల కుప్పలపై వానర దండు

● రైతులకు తిప్పలు ● భయంభయంగా వెళ్తున్న వాహనదారులు





కొండపాక ప్రాంతంలో వానరాల బెడద రైతులను, వాహనదారులను తీవ్రంగా వేధిస్తోంది. కోతుల గుంపులు గుంపులుగా రోడ్లపై, పంట పొలాలపై, ముఖ్యంగా ఆరబోసిన ధాన్యం కుప్పలపై విచ్చలవిడిగా తిరుగుతూ పంట నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఓ వైపు అకాల వర్షాలు, మరోవైపు కోతులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వాటిని వెళ్లగొట్టిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చి ధాన్యాన్ని పాడు చేస్తున్నాయి. బుధవారం కొండపాక, సిరిసినగండ్ల గ్రామాల శివారులో రైతులు పోసిన వడ్ల కుప్పలపై కోతులు తిరుగుతూ, రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

- కొండపాక, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి)





తల్లులకు గుడ్‌న్యూస్

సిద్దిపేట న్యూబస్టాండ్‌లో ఫీడింగ్ రూం ప్రారంభిస్తున్న దృశ్యం

● సిద్దిపేట బస్టాండ్‌లో బేబీ ఫీడింగ్ రూం ప్రారంభం

సిద్దిపేట కల్చరల్, నవంబరు12 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్‌లో తల్లుల కోసం బేబీ ఫీడింగ్ రూం (శిశువుకు పాలిచ్చే గది) ఏర్పాటు చేశారు. "లేడీ సర్కిల్ ఇండియా" అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఈ ఫీడింగ్ రూం ప్రారంభమైంది. మహిళా సాధికారత లక్ష్యంగా దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్న ఈ ఆర్గనైజేషన్ "సర్వీస్ థ్రూ ఫ్రెండ్‌షిప్ అండ్ ఫెలోషిప్" అనే ట్యాగ్‌లైన్‌తో సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఫీడింగ్ రూంలను ఏర్పాటు చేస్తోంది. సిద్దిపేటలో ఏర్పాటు చేసింది తమ సంస్థ చేపట్టిన 80 ఫీడింగ్ రూం అని స్వచ్ఛంద సంస్థ జాతీయ అధ్యక్షురాలు సి.ఆర్. శీషం సబర్వాల్, ఏరియా 9 చైర్‌పర్సన్ దీప శర్మ, సికింద్రాబాద్ సర్కిల్ 17 చైర్‌పర్సన్ భావన సుమన్ తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ భవభూతి, అసిస్టెంట్ మేనేజర్ ఉమామహేశ్వరి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శివాని, నేహా రీమా, మాల్విక పాల్గొన్నారు.



బేబీ ఫీడింగ్ రూం లోపలి భాగం

శివ్వంపేట మండలం దొంతి ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయలేదు. చలిలోనూ చన్నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. విద్యార్థులతోనే వంట పనులు, వంటపాత్రలు శుభ్రం చేయిస్తున్నారు.

చేర్యాల పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, గురుకులంలో దుప్పట్లు, స్వెట్టర్లు, మంకీ క్యాపులు పంపిణీ చేయలేదు. విద్యార్థులు గజగజ వణుకుతూ నిద్రిస్తున్నారు. వాటర్ హీటర్లు లేకపోవడంతో చన్నీళ్లతోనే స్నానాలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

మనూరు మండలం పులుకుర్తి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు దుప్పట్లు, స్వెటర్లు ఇవ్వలేదు. గజగజమంటూనే రాత్రివేళ నిద్రకు ఉపక్రమిస్తున్నారు. సోలార్ వాటర్ హీటర్ ఉన్నప్పటికీ పనిచేయడం లేదు.

కౌడిపల్లి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కిటికీ తలుపులకు అద్దాలు లేక పరదాలు కట్టారు. తలుపులకు గడియలు లేక ఇనుప చువ్వలు అడ్డుగా పెట్టి విద్యార్థులు రక్షణ పొందుతున్నారు. ఇక చన్నీళ్ల స్నానంతోనే వణుకుతూ తరగతులకు హాజరవుతున్నారు.



నర్సాపూర్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో కిటికీకి అడ్డుగా దుప్పట్లు



వెల్దుర్తి బాలుర హాస్టల్‌లో ఉదయం వేళ చలిలోనే చన్నీళ్ల స్నానాలు చేస్తున్న విద్యార్థులు

హాస్టళ్లలో గజగజ

వసతి గృహాలు, కస్తూర్బాల్లో వణుకుతున్న విద్యార్థులు

- చలికాలం వచ్చినా ఇంకా అందని దుప్పట్లు
- చన్నీళ్ల స్నానాలతో ఇబ్బందులు
- పనిచేయని వాటర్ హీటర్లు
- వేడినీళ్ల లేక తప్పని అగచాట్లు
- అధికారులు, వార్డెన్ల నిర్లక్ష్యం
- కలెక్టర్లు కనికరిస్తేనే సమస్యల పరిష్కారం

సంగారెడ్డి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా విద్యాలయాలు, గురుకులాలపై పర్యవేక్షణ కొరవడింది. విద్యార్థులకు రంఛన్‌గా అందాల్సిన దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. కొన్నిచోట్ల సక్రమంగా పంపిణీ చేయగా.. మరికొన్నిచోట్ల వాటి ప్రస్తావనే లేదు. మరి సర్కారు నుంచి వచ్చిన దుప్పట్లు, స్వెటర్లు, బ్లాంకెట్లు ఎటు మాయమయ్యాయో తెలడం లేదు. దీనికి తోడు ఎముకలు కొరికే చలిలో విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తూ గజగజ వణుకుతున్నారు.

ఒక్కోచోట ఒక్కోతీరుగా..

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని హాస్టళ్లలో దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. వాటర్ హీటర్లు లేదంటే కట్టెల పొయ్యి మీద నీటిని వేడి

మిగతా 7వ పేజీలో



వర్గల్ బీసీ హాస్టల్‌లో స్వెటర్లు లేక చలిలోనే చదువుకుంటూ..



నంగునూరులోని ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారి

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

● జిల్లా వ్యవసాయశాఖ అధికారి స్వరూప రాణి

నంగునూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి హెచ్చరించారు. బుధవారం నంగునూరు మండలం నంగునూరు, గట్లమల్యాల, పాలమాకులలోని ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరి రసీదులు ఇవ్వాలని ఫర్టిలైజర్ దుకాణం దారుపకు సూచించారు. ఆమె వెంట నంగునూరు వ్యవసాయ అధికారి వి గీత తదితరులు పాల్గొన్నారు.

16న నవల ఆవిష్కరణ సభ 7

'మహాత్మా జ్యోతిబాపూలే'లో ఉత్సాహంగా క్రీడాపోటీలు 8

పూర్ణకుంభం ఆకృతిలో దీపారాధన

నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా నిత్య కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిత్యకార్తీక దీపోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మండపంలో పూర్ణకుంభం ఆకృతిలో కార్తీక దీపాలను ఏర్పాటు చేశారు.

వర్గల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి):



మైనరూ.. తగ్గాలి జోరు

● మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం ● జిల్లాలో పోలీసుల ప్రత్యేక ఆపరేషన్

- స్కూళ్లు, కాలేజీల వద్ద విస్తృత తనిఖీలు
- పట్టుబడితే జరిమానా, వాహనం సీజ్
- ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 777 కేసులు నమోదు

జిల్లాలో మైనర్ల చేతికి వాహనాలిస్తే ఇక కఠిన చర్యలే! ప్రమాదాలను నివారించడానికి, విలువైన ప్రాణాలను కాపాడడానికి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టారు. వాహనం సీజ్, భారీ జరిమానాలు మాత్రమే కాదు, తల్లిదండ్రులకు తప్పనిసరి కౌన్సెలింగ్, పునరావృతమైతే చట్టపరమైన కేసులతో ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే జిల్లాలో కేసులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

సిద్దిపేట క్రైం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి). జిల్లాల్లోని అన్ని కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ఉండే స్కూళ్లు, కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మైనర్లు వాహనం నడుపుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక వంటి ప్రధాన పట్టణాలలోనూ పోలీసులు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పట్ల పూర్తిగా అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని సూచిస్తున్నారు.





సిద్దిపేటలో డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్‌లతో మాట్లాడుతున్న ట్రాఫిక్ పోలీస్

తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మరుసటి రోజు వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు. మైనర్లకు వాహనం ఇచ్చినందుకు గాను రూ.500 నుంచి రూ.1500 వరకు జరిమానా విధిస్తున్నారు. అంతేకాకుండా, తల్లిదండ్రుల వద్ద నుంచి "మరోసారి మైనర్లకు వాహనాలు ఇవ్వబోము, ఒకవేళ ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు" అని లిఖితపూర్వక హామీ తీసుకుని వదిలిపెడుతున్నారు. ఒకవేళ మైనర్లు రెండోసారి పట్టుబడితే మైనర్‌తో పాటు వాహన యజమానిపై, అలాగే తండ్రిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఖచ్చితంగా వాహన యజమానిపై, తల్లిదండ్రులపై కఠినమైన శిక్ష పడుతుందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తమ పిల్లలు మేజర్ అయిన తర్వాత ముందుగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాన్ని ఇవ్వాలని సూచిస్తున్నారు.

జిల్లాలో 777 కేసులు నమోదు

జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుంచి అక్టోబర్ వరకు మొత్తం 777 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదయ్యాయి. ఈ-చలాన్ కేసులు నమోదు చేసి ఒక్కొక్కరికి రూ.500 నుండి రూ1500 వరకు జరిమానా విధిస్తున్నారు.

మిగతా 8వ పేజీలో



పాఠశాలల్లో సమస్యలపై ఆరా

● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత

సిద్దిపేటకల్చరల్/కొమురవెల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత బుధవారం పలు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం తదితర విషయాలపై ఆరా తీశారు. ఇందులో భాగంగా సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఉన్నాయా లేదా పరిశీలించారు. అనంతరం బాలల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా కొమురవెల్లి మండలంలోని గౌరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆరాతీశారు. ప్రధానోపాధ్యాయుడు పాఠశాల సమస్యలపై వినతిపత్రం అందించగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆమె వెంట కొమురవెల్లి ఎంఈవో బి.రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

దుబ్బాకలో రోడ్ల నిర్మాణానికి నిధులివ్వండి

● ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కలిసిన దుబ్బాక ఎమ్మెల్యే
● మున్సిపాలిటీకి నిధులివ్వాలని ప్రిన్సిపల్ సెక్రెటరీకి విన్నపం



రహదారులు, భవనాలశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, నవంబరు12 (ఆంధ్రజ్యోతి): దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం రూ. 175 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర సచివాలయంలోని రహదారులు, భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌ను బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కలిసి విన్నవించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయం లో రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని, గుంతలమయంగా మారాయని తెలిపారు. కొత్త రహదారుల ఏర్పాటుతో పాటు, రహదారుల విస్తరణకు కూడా నోచుకోలేదన్నారు. దుబ్బాక- హబ్షీపూర్ నాలుగు లేన్ల రహదారి ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా హామీనిచ్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం దుబ్బాక మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ పాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవిని కలిసి విన్నవించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు కాగా వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. వాటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు. అంతేగాక దుబ్బాక మున్సిపల్‌కు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని, దుబ్బాకలోని పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని కోరారు.

పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయండి

ఇటీవల కొత్తగా పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో అమ్మకాలు చేయలేకపోతున్నారన్నారు. పంటనమోదును వెంటనే పూర్తి చేయాలని వ్యవసాయశాఖ కమిషనర్ గోపీని కోరారు. ఫోన్‌చేసి మాట్లాడిన ఎమ్మెల్యే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్పందించిన వ్యవసాయశాఖ కమిషనర్ త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,9.15
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30
లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 6.15,9.15

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING OPENS



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.00,2.00,6.00,9.00

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


రేపే బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

SKML MOTION PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



మిరా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

TRIPURA CREATIONS

రేపే బ్రహ్మాండమైన విడుదల



BHAVAPRITA PRODUCTIONS 9030161717

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం-ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.30pm
జివిఎమ్ - మదీనగూడ 11.30am

వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

MG MOVIES 9989522999

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
లక్ష్మి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ | **వెంకటసాయి - కీసర**



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

Ganga Entertainments 9966963111

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

GLOBAL CINEMAS RELEASE

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

● భార్యకు తీవ్ర గాయాలు



కారులో రామానుజ మృతదేహం

సదాశివపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : కారులో సొంత ఊరికి బయలుదేరిన భార్యాభర్తలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం తెల్లవారుజామున సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామ పరిధిలోని 65వ నెంబరు జాతీయ రహదారిపై జరిగింది. సదాశివపేట సీఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మున్సిపాలిటీ నరసయ్య ఆగ్రహారం గర్వ వీధికి చెందిన పరాంకుశం రామానుజ (53) మహారాష్ట్రలో ఎన్ఆర్‌సీ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం రాత్రి రామానుజ తన భార్య అనురాధతో కలిసి తన కారులో మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో సదాశివపేట మండలం వెంకటాపూర్ వద్దకు రాగానే కారుకు ఎదురుగా వస్తున్న ఓ వాహనాన్ని తప్పించబోయి మరో గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో రామానుజ అక్కడికక్కడే మృతి చెందగా, భార్య అనురాధ తీవ్ర గాయాలపాలైంది. విషయం తెలుసుకున్న సీఐ వెంకటేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్రంగా గాయపడిన అనురాధను చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వెంకటేష్ తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు...



కిషన్ (ఫైల్)

వెల్దుర్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : పొలం వద్ద విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం... శెట్టిపల్లి గ్రామానికి చెందిన పైసా కిషన్(63) బుధవారం ఉదయం పొలం వద్దకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. పొలం వద్ద ఉన్న బోరు మోటారుకు విద్యుత్ సరఫరా కాకపోవడంతో విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నాగమణి, కుమారుడు హరీష్ ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మనియార్‌పల్లిలో యువకుడు...

కోహీర్, నవంబరు 12: (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని మనియార్‌పల్లి గ్రామంలో ఓ యువకుడు విద్యుదాఘాతంతో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోహీర్ పట్టణంలోని జహంగీర్‌వాడ కాలానికి చెందిన సల్మాన్(20) ఎలక్ట్రిషియన్. మంగళవారం మండలంలోని మనియార్‌పల్లి గ్రామ పరిధిలో గల ఓ వ్యవసాయ క్షేత్రంలో వైరింగ్ పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. గతంలో సల్మాన్ సోదరులు కూడా అనారోగ్యంతో మృతి చెందారు. రెండేళ్ల కాలంలోనే ముగ్గురు కొడుకులు మృతి చెందడంతో సల్మాన్ తల్లి, అతడి సోదరి అనాథలయ్యారు. వారు బోరును విలపించడం స్థానికులను కంటతడి పెట్టించింది.

విలేకరిపై కేసు నమోదు

కోహెడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): విలేకరిగా చలామణి అవుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఒకరిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై అభిలాష్ తెలిపారు. కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామానికి చెందిన పొన్నాల సంజీవ్ అనే వ్యక్తి ప్రెస్ రిపోర్టర్ అంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేటకు చెందిన గూడాల దుర్గా రాంబాబు నాలుగు వారాలుగా కోహెడలోని చిరు వ్యాపారులకు రుణాలు ఇస్తూ వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని చెప్పారు. నాలుగు వారాల నుంచి ఓ పీడీఎఫ్ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న పొన్నాల సంజీవ్ ఫోన్ చేసి తాను రిపోర్టర్‌ని అని బెదిరిస్తూ నాకు డబ్బులు ఇవ్వాలి లేదంటే నీ గురించి పేపర్‌లో రాస్తా అని అతడికి వాట్సాప్, ఫోన్ ద్వారా బెదిరించినట్లు తెలిపారు. దుర్గా రాంబాబు ఫిర్యాదు మేరకు పొన్నాల సంజీవ్‌పై చట్టప్రకారం కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించామన్నారు. ఇలాగే ఎవరైనా బెదిరించినచో వారి పైన చట్ట ప్రకారం చర్య తీసుకుంటామనిని ఎస్సై తెలిపారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, మిల్లీ అసోసియేషన్ సభ్యులు

మెదక్ కల్చరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో మెదక్ మిల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారత్ రత్న, స్వాతంత్ర సమరయోధుడు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని మంగళవారం రాత్రి మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ టి. చంద్రపాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిల్లి మెదక్ మిల్లీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఒమర్ ఖాన్, మెదక్ మిల్లీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుజాత అలీసుఫీ, జర్నలిస్టు రియజుద్దీన్, యూసుఫ్, ఫాజిల్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ కాపలా?

● యూనిఫాం చీరల పంపిణీలో జాప్యం

● రెండు నెలలుగా ఎదురుచూపులు

● ఎలుకల బెడద నుంచి కాపాడలేక ఇబ్బందులు



అల్లాదుర్గంలోని ఐకేపీ కార్యాలయంలో నిల్వ ఉంచిన చీరలు

అల్లాదుర్గం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) మహిళలకు యూనిఫాం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రెండు నెలల క్రితం చీరలను మంజూరు చేసింది. అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్, పెద్ద శంకరంపేట తదితర మండలాలకు చెందిన చీరలను సెప్టెంబరులో తెప్పించి అల్లాదుర్గంలోని ఐకేపీ కార్యాలయంలో నిల్వ ఉంచారు. ఈ భవనంలో ఎలుకల బెడద తీవ్రంగా ఉండటంతో, దుస్తులను భద్రంగా ఉంచాలనే ఉద్దేశంతో వాటి చుట్టూ గమ్‌ప్యాడ్‌లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఎక్కడ పాడుచేస్తాయోనని అధికారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అసలే ఇరుకు గది, ఆపై ఈ దుస్తుల నిల్వతో సమావేశాలు నిర్వహించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. జిల్లా అధికారులు స్పందించి, నిల్వ ఉన్న ఈ చీరలను వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గడిపెద్దాపూర్ పెద్ద చెరువులో భారీ మొసలి!



పెద్ద చెరువులో సంచరిస్తున్న మొసలి (వృత్తంలో)

అల్లాదుర్గం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువులో పెద్ద మొసలి కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. బుధవారం ఉదయం కొందరు రైతులు వ్యవసాయ పనుల కోసం అటుగా వెళ్లగా, వారికి భారీ మొసలి కనిపించినట్లు వారు తెలిపారు. ఈ చెరువులోకి మొసలి ఎలా వచ్చిందని వారు విస్మయం వ్యక్తం చేశారు. చెరువులో సంచరిస్తున్న ఈ మొసలిని కొందరు సెల్ ఫోన్‌లో చిత్రీకరించి విడుదల చేయడంతో, స్థానికుల్లో ఎక్కడ చూసినా ఈ మొసలి వార్తే చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థులందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మల్లన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం



మంత్రాలు పఠిస్తున్న అర్చకులు

కొమురవెల్లి, నవంబర్ 13(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం పవిత్ర కార్తీకమాస దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక బహుళ అష్టమిని పురస్కరించుకుని 23వ రోజు దీపోత్సవంలో భాగంగా ఆలయ మహా మండపంలో నవగ్రహ స్తోత్ర పఠనం, కాలభైరవ అష్టక పఠనం గావించారు. అనంతరం హరిద్రా లింగ ఆకృతిలో దీపాలంకరణ చేసి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దీపోత్సవంలో పాల్గొని తరించారు. మహిళలకు ఆలయాధికారులు, అర్చకులు దీపపు ప్రమిదలు, పూజా సామగ్రిని, ప్రసాదాలను అందించారు. ఆలయాధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లను అందజేస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

దుబ్బాక, నవంబర్ 13(ఆంధ్రజ్యోతి): అక్బర్‌పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పేద విద్యార్థినులకు బుధవారం సైకిళ్లను పంపిణీ చేశారు. దాతలు అందించిన 44 సైకిళ్లను సిద్దిపేట డీఈవో శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు నీలం శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, సికింద్రాబాద్ లేడీస్ సర్కిల్ 17, టీ బ్రివాలా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థల సహకారంతో బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో సైకిళ్లు అందించిన సంస్థలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో అంజయ్య గౌడ్, సంస్థల ప్రతినిధులు శివానీ టీ బ్రివాలా, షీషం సబర్వాల్, భావనా సుమన్, దీపికా, నేహా, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, పీఎసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ పాల్గొన్నారు.

16న నందిని సిధారెడ్డి నవల ఆవిష్కరణ



కరపత్రాన్ని విడుదల చేస్తున్న మరసం ప్రతినిధులు

సిద్దిపేట క్రైం నవంబర్ 12(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి రచయిత నందిని సిధారెడ్డి రచించిన నాగటి తరం నవల ఆవిష్కరణ సభ ఈ నెల 16న కొండపాక మండలం బందారంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంజీరా సంఘం ప్రతినిధులు కొమురవెల్లి అంజయ్య, పప్పుల రాజిరెడ్డి, ఎన్. భగవాన్ రెడ్డి బోరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పొన్నాల బాలయ్య, తోట అశోక్, సిద్దెంకి యాదగిరి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రను వేసిన నందిని సిధారెడ్డి అనుభవాలనుంచి రచించిన ఈ నవల ఆవిష్కరణ సభకు ప్రముఖ సంపాదకులు, రచయిత బైస దేవదాసు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ప్రముఖ కవి వాసిరెడ్డి నవీన్ నవలను ఆవిష్కరిస్తారని, తెలంగాణ రచయిత సంఘం అధ్యక్షులు కవి, రచయిత నాళేశ్వరం శంకరం సమీక్షిస్తారని తెలిపారు.



కొడిపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చన్నీళ్లతోనే ముఖాలు కడుక్కుంటున్న విద్యార్థులు

హాస్టళ్లలో గజగజ

5వ పేజీ తరువాయి

చేసి స్నానాలకు అందిస్తున్నారు. కానీ కొన్ని చోట్ల దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయలేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. హాస్టళ్ల వార్డెన్లు సక్రమంగా పర్యవేక్షించిన చోట ఎలాంటి సమస్యలు లేవు. కానీ నిర్లక్ష్యంగా ఉండేవారి హాస్టళ్లలోనే సమస్యలు నెలకొన్నట్లుగా 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో తేటతెల్లమైంది. దుప్పట్లు, స్వెటర్లు రాలేదా.. వచ్చినా పంచలేదా అనే విషయంపై అస్పష్టత నెలకొంది.

ఎముకలు కొరికే చలిలో..

గత నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ప్రధానంగా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో అత్యధిక చలి ఉంటుందని, 10డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే చలిగాలులు వీస్తూ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తాజా పరిణామాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అధికార యంత్రాంగం ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను విస్మరించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే విద్యార్థులకు దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాపులు అందించాల్సి ఉండగా ఆ పరిస్థితి లేకపోయింది. ఎముకలు కొరికే చలిలోనే విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తూ ఇబ్బంది పడుతున్నారు.



మెదక్ సమీకృత వసతిగృహంలో ఇంటి నుంచి తెచ్చుకున్న దుప్పట్లు కప్పుకొని చదువుకుంటున్న విద్యార్థులు



వట్‌పల్లి మండలం దేవునిపల్లి ఎస్సీ హాస్టల్‌లో పనిచేయని వాటర్ హీటర్

మధ్యాహ్నం, సాయంత్రాల్లో స్నానాలు..

వాటర్ హీటర్లు పనిచేయని చోట, కట్టెల పొయ్యిలపై నీళ్లు వేడిచేయని హాస్టళ్లలో విద్యార్థులు రూటు మార్చారు. ఉదయాన్నే చన్నీటి స్నానం చేస్తే జలుబు, జ్వరంతోపాటు వణుకుతూ ఇబ్బందులు పడుతున్నామని గ్రహించి కొంతమంది ఇతర వేళల్లో స్నానాలు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో స్నానాలు చేస్తుండగా.. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు సాయంత్రం వేళ స్నానం ఆచరిస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో పలువురు విద్యార్థులు ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు.

కనికరించాల్సింది కలెక్టర్లే..

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలపై ఇప్పటికే సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించారు. భోజనం, ఇతర సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆరా తీస్తున్నారు. కాగా చలికాలంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపైనా ఒకసారి ఫోకస్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలనే విన్నపాలు ఉన్నాయి. అదే విధంగా వసతి గృహాల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లు, సంబంధిత అధికారులపై చర్యలు కూడా తీసుకోవాలని అటు విద్యార్థులు, ఇటు స్థానికులు కోరుతున్నారు.

సంక్షిప్తం

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో నాగపురి జడ్పీఎస్ఎస్ విద్యార్థి ప్రతిభ

చేర్యాల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో చేర్యాల మండలం నాగపురి జడ్పీఎస్ఎస్ 9వ తరగతి విద్యార్థి భీమనపల్లె దీక్షిత చక్కటి ప్రతిభ కనబరిచింది. జిల్లాస్థాయి ప్రథమస్థానంలో నిలిచి సీపీ విజయ్ కుమార్ చేతులమీదుగా బహుమతి అందుకున్నది. బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెచ్ఎం అయిలయ్య, ఉపాధ్యాయులు దీక్షితను సత్కరించి అభినందించారు.

రణభేరి మహాసభ విజయవంతం చేయాలి

సిద్దిపేట క్రైం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): రణభేరి మహాసభ విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 23న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో జరగనున్న మాలల రణభేరి మహాసభ కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రాయలే బూరుగుల వెంకటేశ్వర్లుతో కలసి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు డిమాండ్ల సాధన కోసం రణభేరి మహాసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధక్షుడు ఏల్లేష్, జిల్లాప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

చేర్యాల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వార్షిక పరీక్షల సన్నద్ధత కోసం చేర్యాల పట్టణంలోని పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్ పదో తరగతి విద్యార్థులందరికీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాలనర్సయ్య బుధవారం ఆల్ ఇన్‌వన్ బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివగారి అంజయ్య, భూమిగారి రాజేందర్, ఒగ్గు శ్రీశైలం, రామగళ్ల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మిరుదొడ్డి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మిరుదొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తేకల నాగేష్‌రెడ్డి తల్లి దుర్గవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. బుధవారం ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తికార్తీకగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంట మాజీ ఎంపీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

మద్దూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు శంకర్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మద్దూరు మండలం. నర్సాయపల్లి, గాగిళ్లాపూర్, ధర్మారం, మర్మాముల, రేబర్తి గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పనుల వేగవంతాన్ని ఎంపీడీవో రాంమోహన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం శంకర్ మాట్లాడారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సహనీ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ప్రచారజాతను విజయవంతం చేయాలి

చేర్యాల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): సీపీఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 17,18 తేదీలలో సిద్దిపేట జిల్లాకేంద్రం, కోహెడ, హుస్నాబాద్ ప్రాంతాల్లో నిర్వహించతలపెట్టిన ప్రచార జాతను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ప్రచారజాత కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 26న ఖమ్మంలో శతజయంతి ఉత్సవాల ముగింపు సభ జరపతలపెట్టిన క్రమంలో జిల్లాలో ప్రచార జాత చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రచార జాతతో పాటు ముగింపుసభకు అన్నివర్గాలు తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఈరు భూమయ్య, జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత,సుదర్శన్, మహేందర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన బుధవారం అందజేశారు. ఆయనవెంట నాయకులు మద్ది రాజిరెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజాం తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ములుగు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో గంగబోయిన రాజయ్య మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. పదివేల ఆర్థిక సహాయం బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యుడు నాగేష్ ముదిరాజ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

● సిద్దిపేట మున్సిపల్ కమిషనర్



20వ వార్డులో మురుగు కాలువలను పరిశీలిస్తున్న కమిషనర్

సిద్దిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ముందుగా తెల్లవారుజామున మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. అనంతరం వార్డులలో పారిశుధ్య లోపం లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులు రోడ్లు శుభ్రం చేసే చీపుర్లకు తప్పనిసరిగా కర్రలను బిగించాలని, తద్వారా రోడ్లు శుభ్రం చేయుటకు సులువుగా ఉంటుందన్నారు. చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్తూ చెత్త సేకరణ చేయాలని తెలిపారు. ఎవరైనా బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేసినట్లయితే వెంటనే గుర్తించి వారికి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు.

పలువురికి జరిమానా

మంగళవారం చిరంజీవి అనే వ్యక్తి ఇంట్లో వెలువడిన చెత్తను కోమటి చెరువు బ్రిడ్జి వద్ద వేయటం గమనించి వెంటనే అతడికి రూ. 1500, శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి రూ. 25 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సైతం బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేసినట్లయితే ఉపేక్షించబోమన్నారు.

కమిషనర్ దృష్టికి పలు సమస్యలు

35వ వార్డు కాలనీవాసులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శివసాయి అపార్ట్‌మెంట్ పక్కన శిథిలావస్థలో ఉన్న గృహంలో చెట్లు పెరిగి బొంత పురుగు వ్యాప్తి చెంది అపార్ట్‌మెంట్‌లోకి రావడం వల్ల పిల్లలకు పలు రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. వెంటనే గృహ యజమానికి నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ ఎలాంటి కూల్చివేతలు కానీ మట్టి తొలగింపు పనులు కానీ చేపట్టకపోతే వారిపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. 36వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలను, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించేందుకు కృషిచేస్తామని తెలిపారు. వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించారు. 20వ వార్డులో మురికి కాలువలో పూడుకుపోయి ఉండడాన్ని గమనించి వెంటనే మురికి కాలువలు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డులో పలు మురికి కాలువల పైన స్లాబ్ నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కౌన్సిలర్ రియాజుద్దీన్, నాయకులు సాకి ఆనంద్, ఊదర మణిదీప్‌రెడ్డి, భూంపల్లి శ్రీహరి, అధికారులు ప్రవీణ్, భరద్వాజ్ తదితరులు ఉన్నారు.

కొండపోచమ్మ సన్నిధిలో కనులపండువగా శివపార్వతుల కల్యాణం



కొండపోచమ్మ ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణోత్సవం

జగదేవ్‌పూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపోచమ్మ ఆలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ చైర్‌పర్సన్ అనుగీత హరిప్రసాద్‌రావు, ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ రజిత రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం హోమంలో పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ కనులపండువగా సాగింది. కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, వజ్రమ్మ, జనార్దన్‌రెడ్డి, ఆగమల్లు, నరేష్, కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మాపూర్ గుట్టల్లో..



శ్రీత్రిపుర భైరవీ సమేత మహా కాలభైరవ కల్యాణం జరిపిస్తున్న పూజారులు

హుస్నాబాద్‌రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గుట్టల్లోని 12వ శతాబ్దం నాటి అతి పురాతన కాలభైరవ క్షేత్రంలో బుధవారం శ్రీ త్రిపుర భైరవీ సమేత మహా కాలభైరవ కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయం మహాయజ్ఞం, 64 త్రికోణ యజ్ఞకుండలాల్లో నిర్వాహకులు పోలోజు క్షకాంత ఆచార్య ఆధ్వర్యంలో హోమక్రతువులను ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

మహాత్మా జ్యోతిబాపూలేలో ఉత్సాహంగా క్రీడాపోటీలు



జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

వర్గల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వర్గల్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం జిల్లాస్థాయి అండర్ 14, 19 క్రీడాపోటీలు రెండో రోజు ఉత్సాహంగా జరిగాయి. ముందుగా అండర్ 19కు నిర్వహించిన చెస్‌లో మొదటి స్థానం ఎస్ కీర్తన (వర్గల్), రెండో స్థానంలో భానుశ్రీ (తూప్రాన్) విజయం సాధించారు. షార్ట్‌పుట్ విభాగంలో ఎల్ అశ్వినీ(వర్గల్), రెండోస్థానంలో ఆర్ వసంత (వర్గల్) విజేతలుగా నిలిచారు. టెన్నికాయిట్‌లో ప్రథమస్థానంలో శరణ్య, వర్షిణి (వర్గల్), ద్వితీయ స్థానంలో హర్షిత, రిషిత (చింతమడక) పాఠశాలల విద్యార్థులు విజయం సాధించారు. వాలీబాల్‌లో ప్రథమ స్థానంలో నర్సాపూర్ పాఠశాల విద్యార్థులు, రెండో స్థానంలో వర్గల్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్స్ హైజంప్‌లో అశ్వినీ(వర్గల్) ప్రథమ స్థానం సాధించగా, రెండవ స్థానంలో స్వాతి (చింతమడక) నిలిచారు. రన్నింగ్ 400 మీటర్లు లో నవనీత (వర్గల్) విజయం సాధించారు. కబడ్డీలో అండర్ 14, 19 విభాగంలో ప్రథమ స్థానం వర్గల్ పాఠశాలకు దక్కింది, అండర్ 14 విభాగంలో నర్సాపూర్, అండర్ 19 విభాగంలో చింతమడక పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానాలను దక్కించుకున్నారు. ఖోఖోలో అండర్ 14 విభాగంలో హుస్నాబాద్ ప్రథమ స్థానం సాధించగా రెండో స్థానంలో జోగిపేట పాఠశాల నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి అభినందించారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దౌల్తాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ పేర్కొన్నారు. బుధవారం దౌల్తాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీ వాత్సవ, స్టూడెంట్ కౌన్సెలర్ శివకుమార్ ఆధ్వర్యంలో మహిళా అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, డ్రగ్స్ నివారణ తదితర అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ విద్యాపరిషత్ డైరెక్టర్ అందించిన పోస్టర్లను కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు.

రైస్‌మిల్లర్ల కొర్రీలతో బేజారు

● కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతుల ఆగ్రహం

మద్దూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి నిబంధనల మేరకు ధాన్యాన్ని విక్రయించినా రైస్ మిల్లుల యజమానులు కొర్రీలు పెడుతుండటం రైతులను అసంతృప్తికి గురి చేస్తున్నది. రైస్‌మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో పాటు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్దూరు, దూళిమిట్ట మండలాల్లో కలిపి 6 ఐకేపీ సెంటర్లు, 14 సొసైటీ కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు ప్రారంభించారు. ఏఈవోలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిబంధనల మేరకు మాయిశ్చర్ గల ధాన్యాన్ని విక్రయించుకునేందుకు పర్మిషన్ రాసి ఇస్తూ నిర్వాహకులతో ధాన్యానికి కాంటాలు పెట్టిస్తున్నారు. నిర్వాహకులు లారీల్లో లోడ్ చేసి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తుండగా నర్సాయపల్లి చేర్యాల మధ్యలో గల లక్ష్మీగణపతి రైస్‌మిల్లు యాజమానులు కొర్రీలు పెడుతూ ధాన్యాన్ని తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. నిబంధనల మేరకు విక్రయించిన ధాన్యం బాధ్యత నిర్వాహకులది కావడంతో రైసు మిల్లర్ల కొర్రీలతో నిర్వాహకులు ఆందోళన చెందుతుండగా, మరోవైపు కాంటావేయడంలో జాప్యం చోటు చేసుకుంటున్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దూళిమిట్టలో ఓ రైతుల సంఘం భూముల్లో ఏర్పాటు చేసిన ధాన్యం విక్రయ కేంద్రంలో తమకు ఏమైనా డబ్బులు చెల్లిస్తేనే ఇక్కడ నుంచి ధాన్యాన్ని తరలించుకునేందుకు అనుమతిస్తామని చెప్పడంతో ధాన్యం తరలింపు నిలిచిపోయినట్లు నిర్వాహకులు తెలిపారు. ధాన్యం తరలింపునకు అడ్డుపడుతున్న సంఘంవారితో పాటు కొర్రీలు పెడుతున్న రైస్ మిల్లు యజమానులపై డీసీవోకు ఫిర్యాదు చేసినట్లు సొసైటీ సీఈవో శ్రీధర్ తెలిపారు. కాగా వల్లంపట్ల కూటిగల్ గ్రామాల మధ్య వర్షానికి ఇటీవల పాడైన కల్వర్టు వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. కొండాపూర్, కూటిగల్ గ్రామాల్లోని కేంద్రాల్లో సేకరిస్తున్న ధాన్యం ఈ దారి గుండా రైస్ మిల్లులకు తరలించలేని పరిస్థితులు నెలకొన్నాయి. అధిక లోడుతో వెళ్లే క్రమంలో లారీలు కల్వర్టు వద్ద ఇరుక్కుపోయే ప్రమాదం ఉన్నందున వెంటనే అధికారులు రోడ్డుకు రమ్మతులు చేయించాలని సీఈవో శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

మైనరూ.. తగ్గాలి జోరు

(5వ పేజీ తరువాయి)

ఈ ఏడాది మొత్తం మైనర్ డ్రైవింగ్ కేసుల ద్వారా రూ. 388500 జరిమానా విధించారు. ఇక బైక్ రేసింగ్‌కు పాల్పడే వారిపై కూడా కఠినమైన చర్యలు తీసుకునేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమవుతోంది.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున, దానిపై ప్రత్యేక దృష్టి సారించాం. జిల్లాలో ఎక్కడైనా మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు కనబడితే వెంటనే వాహనాన్ని సీజ్ చేసి జరిమానా విధిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. మైనర్లు వాహనాలు నడిపినప్పుడు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలి.

- సుమన్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

గజ్వేల్ రూరల్ నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి సూచించారు. బుధవారం గజ్వేల్‌లోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎఎస్ఐ జగదీశ్వర్, కాలేజీ ప్రిన్సిపాల్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సదానందం

హుస్నాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని పోలీసు డివిజన్ కార్యాలయంలో నేర నియంత్రణపై జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై చర్చించారు. దొంగతనాలు జరగకుండా చూడాలని, శాంతి భద్రతల పరిరక్షణలో క్రమశిక్షణగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో సీఐ శ్రీనివాస్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్ తదితరులున్నారు.

ఆ స్థలంలో వైన్స్‌కు అనుమతి ఇవ్వొద్దు

గజ్వేల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): గుడి, బడి ఉన్న చోట వైన్స్ షాప్‌కు అనుమతి ఇవ్వవద్దని మహిళలు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డులో ఐవోసీ వద్ద వైన్స్ షాప్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతున్నట్లు మహిళలకు సమాచారమందింది. ఈమేరకు సంతోషిమాత ఆలయం, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్సు, బాలికల ఎడ్యుకేషన్ హబ్, ఐవోసీ మైదానం ఉన్న చోట వైన్స్‌ను ఏర్పాటు చేస్తే అందరికీ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతూ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి స్థానిక మహిళలు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థినులు, అధికారులు, భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యే చోట వైన్స్‌కు అనుమతి ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్, సీపీని పత్రికాముఖంగా కోరారు.

ధర్మ పోరాట దీక్షలను విజయవంతం చేయాలి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిర్వహించే ధర్మ పోరాట దీక్షలను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం హుస్నాబాద్‌లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు అన్ని పార్టీలు కలసిరావాలని కోరారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు హుస్నాబాద్ తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డిసెంబరు 9వ తేదీ వరకు హామీలను అమలు చేయనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల ఉదారత

గజ్వేల్ రూరల్, నవంబర్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన హిమగిరి అష్ట మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దంపతులు మల్లికార్జున్ సౌజన్య సహకారంతో ఇద్దరు అమ్మాయిలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ హిమగిరి అష్ట మిత్ర బృందం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గజ్వేల్ మండలం కొడకండ్ల, వర్గల్ మండలం నెంటూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు నిరుపేద అమ్మాయిలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 14 మంది పట్టివేత

● రూ. 1,11,000 జరిమానా.. ముగ్గురికి జైలు

సిద్దిపేట క్రైం/గజ్వేల్ రూరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట, గజ్వేల్ పట్టణాల్లో ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 14 మంది పట్టుబడ్డారు. వారిని బుధవారం ఆయా కోర్టుల్లో ప్రవేశపెట్టగా న్యాయాధికారులు రూ. లక్షా 11వేల జరిమానా విధించారు. పలువురికి జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 10 మంది పట్టుబడ్డారు. వారిని సిద్దిపేట అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి ఎదుట కోర్టులో హాజరుపరచగా విచారణ అనంతరం మొత్తం రూ.1,01,000/- జరిమానా విధించారు. అలాగే గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి తెలిపిన వివరాల మేరకు.. గజ్వేల్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇటీవల పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో నలుగురు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డారు. వారిని గజ్వేల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ఎదుట కోర్టులో హాజరుపరచగా ఒకరికి రూ.10వేల జరిమానా విధించారు. ఇద్దరికి 3 రోజులు, ఒకరికి 2రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ విద్యాసాగర్

సిద్దిపేట అర్బన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): నూతన గృహ నిర్మాణ ప్రదేశంలో ఉంచిన ఎలివేటర్ బ్రాకెట్స్ చోరీ కేసును త్రీటౌన్ పోలీసులు ఛేదించారు. నిందితులైన నలుగురు మహిళలు, ఒక పురుషుడిని అరెస్టు చేసి, చోరీ సామగ్రిని బాధితుడికి అప్పగించారు. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పరిధిలోని మైత్రీవనం ఎస్ఆర్ నగర్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడైన బొజ్జ చంద్రకాంత్ నూతనంగా ఇంటిని నిర్మిస్తున్న సందర్భంగా లిఫ్ట్‌కు సంబంధించిన ఎలివేటర్ వాకిట్లో ఇంటిలో ఉంచారు. కాగా అవి చోరీకి గురైనట్లు త్రీ టౌన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం మైత్రీవనం ఏరియాలో అనుమానాస్పదంగా ప్లాస్టిక్ డబ్బాలు సీసాలు ఏరుకుంటున్నవారిని పట్టుకుని విచారించగా తామే చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని సీఐ వివరించారు. దొంగతనం చేసిన రోజే రంగదాంపల్లి శివారులో రాజీవ్ రహదారి పక్కనగల శ్రీ రాజరాజేశ్వర స్క్రాప్‌షాప్‌లో రూ.4 వేలకు విక్రయించినట్లు నిందితులు తెలిపారు. వారి వద్ద నుంచి లిఫ్ట్ ఎలివేటర్ రాకెట్స్ స్వాధీనపరచుకొని బాధితుడికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. వీరు గతంలో కూడా పలు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

యువతకు సామాజిక స్పృహ ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్

సిద్దిపేట కల్చరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగర అభ్యాసవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన మంత్రి విష్ణువర్ధన్ హాజరై మాట్లాడారు. యువత సామాజిక స్పృహ ఉండాలన్నారు. ఏబీవీపీ విద్యారంగ సమస్యలతో పాటు దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే మరొక పక్క నిర్మాణాత్మక కార్యక్రమాలు కూడా చేస్తుందన్నారు. కార్యక్రమంలో మెదక్ విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్, సిద్దిపేట, మెదక్ జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మిపతి, సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు వెంటనే వేతనాలివ్వాలి

● జీజీహెచ్ ఆసుపత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

సిద్దిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వైద్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనుబంధ మెడికల్ కళాశాలలో గత రెండు నెలలుగా వేతనాలు అందించడం లేదంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు లగిశెట్టి రాజు, నాగరాజు, అనిల్ సంధ్య, సరిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే



యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు

సిద్దిపేట రూరల్,నవంబరు 12(ఆంధ్రజ్యోతి): విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో అత్యంత కీలకమని, యోగాసనాలు విద్యార్థుల్లో శారీరక, మానసిక సమతుల్యతను పెంపొందిస్తుందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి యోగా ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యోగా సాధన విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని వివరించారు. .అనంతరం ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సౌందర్య మాట్లాడుతూ అండర్-14, 17 విభాగాల్లో ఉమ్మడి జిల్లా నుంచి 150 మంది బాలురు, బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడకారులు ఈ నెల 15,16,17 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో గౌరి మోహన్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోటసతీష్, సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

మర్కుక్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సంఘం సభ్యత్వ సేకరణలో భాగంగా మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్, మర్కుక్, పాములపర్తి, చేబర్తి, శివారువెంకటాపూర్, పాతూరు, ఇప్పలగూడెం, దామరకుంట, ఎర్రవల్లి, వర్దరాజ్‌పూర్, కర్కపట్ల తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్‌లు రాజులు, యూసుఫ్, జెన్ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి బాల్‌రెడ్డి, వెంకటయ్య, ములుగు మండల అధ్యక్షుడు విద్యాధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ పేర్కొన్నారు. చేర్యాల పట్టణంలోని కార్యాలయంలో బుధవారం జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి లేక కూలీలు వలస బాట పడుతున్నారన్నారు. రోజుకూలీ రూ.600కు పెంచడంతో పాటు 200రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.